www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక - 97 గురువారం13 జూన్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# కొలువుదీరిన కొత్త ప్రభుత్వం



- ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం
- మంత్రులుగా 24 మంది సైతం..
- ప్రధాని మోడీ సహా సినీ, రాజకీయ ప్రముఖుల హాజరు
- వేదికపై ప్రత్యేక ఆకర్షణగా మెగా బ్రదర్స్



మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం

**అమరావతి జూన్ 12 ప్రజావినికిడి:**

ఏపీ నూతన ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయన చేత ప్రమాణం చేయించారు. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. ప్రధాని మోదీ చంద్రబాబును ఆత్మీయ ఆలింగనం చేసుకుని అభినందించారు. అనంతరం ఏపీ మంత్రిగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. కొణిదెల పవన్‌కల్యాణ్ అనే నేను అని ఆయన అనగానే అభిమానుల కేరింతలతో సభా ప్రాంగణం మార్మోగింది. ఏపీ మంత్రిగా రెండోసారి టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రమాణం చేశారు. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణం చేయించారు. కాగా, ఈ కార్యక్రమానికి మహామహులు హాజరయ్యారు. మంత్రుల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేయగా.. మెగా అభిమానులు అరుపులు, కేకలతో సందడి చేశారు.

మిగతా 2లో.

# తెలంగాణ టెట్ ఫలితాల విడుదల

- టెట్ ఫలితాలను విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- టెట్-2024కు మొత్తం 2,86,381 మంది అభ్యర్థుల దరఖాస్తు
- పేపర్-1 పరీక్షకు 85,996 అభ్యర్థులు హాజరు కాగా 57,725 మంది ఉత్తీర్ణత
- పేపర్-2కు 1,50,491 మంది హాజరు కాగా 51,443 అభ్యర్థుల అర్హత



4లో.

# రుణమాఫీకి కార్యాచరణ

- విధివిధానాల ఖరారుకు వారంలో కేబినెట్ భేటీ
- వనరుల సమీకరణపై ప్రభుత్వం దృష్టి
- రుణమాఫీకి కటాఫ్ తేదీపై కసరత్తు
- అర్హులైన రైతులందరికీ లబ్ధి చేకూరేలా విధివిధానాలు



2లో.

# కువైట్ లో ఘోర అగ్నిప్రమాదం..

## 40 మంది భారతీయుల సజీవ దహనం

జూన్ 12 ప్రజావినికిడి : గల్ఫ్ దేశం కువైట్ లో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 49 మంది సజీవ దహనం కాగా, వారిలో 40 మంది భారతీయులు ఉన్నారు. 50 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలోనూ 30 మంది వరకు భారతీయులు ఉన్నట్టు గుర్తించారు. మంగాఫ్ ప్రాంతంలోని ఓ కంపెనీకి చెందిన భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో, కార్మికులు ఆ భవనంలో చిక్కుకుపోయారు. ఆరు అంతస్తుల ఆ భవనంలో 160 మంది వరకు కార్మికులు నివాసం ఉంటున్నారు.

వంట గదిలో మొదలైన మంటలు నిమిషాల వ్యవధిలో మొత్తం పాకిపోయాయి. తప్పించుకునే వీల్లేక కార్మికులు మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు ఈ ప్రమాద ఘటన చోటుచేసుకుంది.

కువైట్ అగ్నిప్రమాదంలో పదుల సంఖ్యలో భారతీయులు మృతి చెందడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు ట్వీట్ చేశారు. కువైట్ లోని భారత దౌత్యకార్యాలయం ఈ ప్రమాద ఘటన, తదనంతర పరిణామాలను



నిశితంగా పరిశీలిస్తోందని పేర్కొన్నారు. కాగా, కువైట్ లోని భారత దౌత్య కార్యాలయం అత్యవసర హెల్ప్ లైన్ నెంబరును ప్రకటించింది. సహాయ, సమాచారాల కోసం ం965-65505246 నెంబరును ఫోన్ చేయాలని సూచించింది

# ఒడిశా సీఎంగా మోహన్ మాఝీ ప్రమాణం...

హాజరైన మోదీ, నవీన్ పట్నాయక్



2లో.

# రుణమాఫీకి కార్యాచరణ



హైదరాబాద్ జూన్ 12ప్రజావినికిడి :

:రైతు రుణమాఫీ అమలు చేసే దిశగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణను ముమ్మరం చేసింది. ఆగస్ట్ 15లోగా రైతులకు రుణమాఫీ చేస్తామని ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రైతుల కు ఇచ్చిన హామీ ప్రకారం గడువులో గా రు ణమాఫీ చేసేందుకు సన్నాహాలు చే యాల ని ఇటీవలే రేవంత్‌రెడ్డి వ్యవసాయ శాఖ, ఆర్థికశాఖ అధికారులను ఆదేశించా రు. రు ణమాఫీపై చర్చించి విధివిధానాలు ఖ రారు చేసేందుకు వారంరోజుల్లో రాష్ట్ర మం త్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ము ఖ్యమంత్రి నిర్ణయించారు. రుణమాఫీ అ మలు చేసేందుకు అవసరమై న ప్రభుత్వ ప రమైన నిర్ణయాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ దిశగా ప్రభుత్వం వనరుల సమీక్షరణపై దృష్టిపెట్టింది. రుణమాఫీకి ఎన్ని నిధులు అవసరం.. దానికి తగ్గట్లుగా నిధుల సమీకరణకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు, అందుబాటులో ఉన్న వనరులన్నింటినీ ప్రభుత్వం పరిశీలిస్తోం ది.

మరోవైపు రుణమాఫీ అమలుకు ఏ తేదీని కటాఫ్‌గా తీసుకోవాలి.. అసలైన అర్హులైన రైతులందరికీ లబ్ధి చేకూరేలా విధివిధానాలు ఎలా ఉండాలనే కసరత్తు మొదలు పెట్టింది. గతంలో జరిగిన రుణమాఫీ అమలు తీరును పరిశీలించటంతో పాటు అవసరమైతే ఇతర రాష్ట్రాల్లో రుణమాఫీ పథకాలు, వాటి అమలుకు అనుసరించిన పద్ధతిని సంబంధిత శాఖల అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలు, అనుసరిస్తున్నవిధివిధానాలు, నిర్దేశించిన అర్హతలను కూడా పరిశీలిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకంలో భాగంగా దేశంలో అర్హులైన రైతులందరికీ ప్రతి ఏడాది రూ.6 వేలు ఆర్థిక సాయం అందిస్తోంది. రూ.2 వేల చొప్పున మూడు విడతల్లో అర్హులైన రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జడ్పీ ఛైర్మన్లు, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు, కేంద్ర రాష్ట్ర ఉద్యోగులు, రూ.10 వేలకు మించి పెన్షన్ అందుకునే రిటైర్డ్ ఉద్యోగులు, ఐటీ పన్ను చెల్లించేవారు, డాక్టర్లు, ఇంజనీర్లు, సీఏ, ఆర్కిటెక్ట్ లాంటి ప్రొపెషనల్స్ ను ఈ పథకం నుంచి మినహాయించింది. పీఎం కిసాన్ పథకానికి కేంద్రం అనుసరించిన మార్గదర్శకాలు అసలైన రైతులకు లబ్ధి చేకూర్చిందనే చర్చ జరిగింది. అందుకే రుణమాఫీ అమలుకు ఎటువంటి మార్గదర్శకాలు పాటించాలి.. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి రైతుకు మేలు జరిగేలా ఎలాంటి విధివిధానాలుండాలనేది రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రభుత్వం రుణమాఫీతో చేయూతను అందించటం ద్వారా రైతుల చేతులను బలోపేతం చేయడానికి రేవంత్ రెడ్డి ధ్రుడ నిశ్చయంతో ఉన్నారు. అసలైన రైతులు, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రైతుల కుటుంబాలన్నీ ప్రభుత్వం అందించే లబ్ధిని అందుకునేలా మార్గదర్శకాలుండాలని ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం నిర్ణీత గడువులోగా పంట రుణాలు మాఫీ చేయటాన్ని ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యాంశంగా చేపట్టారు. పంట పండించే ప్రతి పేద రైతుకు లబ్ధి చేకూరేలా ఈ పథకం అమలు చేసి తీరాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అందుకే రైతు రుణమాఫీ పథకం అమలు దిశగా ప్రభుత్వం వేగంగా కార్యాచరణ

## తెలంగాణ టెట్ ఫలితాల విడుదల




హైదరాబాద్ జూన్ 12
ప్రజావినికిడి :

ఈసారి అర్హత సాధించని వారికి వచ్చే టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెలుసుబాటు

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. మొత్తం 2,86,381 మంది అభ్యర్థులు ఇందుకోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. పేపర్-1పరీక్షకు 85,996 అభ్యర్థులు హాజరు కాగా 57,725 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. పేపర్-2కు 1,50,491 మంది హాజరయ్యారని, వారిలో 51,443 అభ్యర్థులు అర్హత సాధించారని అధికారులు తెలిపారు. పేపర్-1లో 67.13 శాతం, పేపర్-2లో 34.18 శాతం మంది అర్హత సాధించారని అధికారులు వెల్లడించారు. 2023తో పోలిస్తే పేపర్-1లో 30.24 శాతం, పేపర్-2లో 18.88 శాతం ఉత్తీర్ణత పెరిగిందని పేర్కొన్నారు. ఫలితాలను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ **https://schooledu.telangana.gov.in** లో చూడొచ్చన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టెట్-2024లో అర్హత సాధించని వారికి వచ్చే టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెలుసుబాటు కల్పించింది. అదేవిధంగా ఇప్పుడు అర్హత సాధించిన వారికి ఒకసారి ఉచితంగా డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఇచ్చింది. కాగా, డీఎస్సీ ద్వారా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

## ఆధార్-రేషన్ కార్డ్ లింక్ చేయని వారికి మరో అవకాశం

### సెప్టెంబర్ 30 వరకు పొడిగించిన కేంద్రం



హైదరాబాద్ జూన్ 12ప్రజావినికిడి :

ఆధార్ - రేషన్ కార్డు లింక్ చేయని వారికి కేంద్ర ప్రభుత్వం మరోసారి అవకాశమిచ్చింది. ఈ రెండూ లింక్ చేసుకోవడానికి గడువును సెప్టెంబర్ 30 వరకు పొడిగించింది. వాస్తవానికి ఈ గడువు జూన్ 30వ తేదీతో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో గడువును మరో మూడు నెలలు పొడిగించింది. రేషన్ కార్డులు దుర్వినియోగం అవుతున్న నేపథ్యంలో అవకతవకలను అడ్డుకోవడానికి ఆధార్ - రేషన్ కార్డును లింక్ చేయాలని కేంద్రం గతంలో ఆదేశించింది. ఈ రెండింటి అనుసంధానం వల్ల అర్హులకు ఆహార ధాన్యాలు అందడంతో పాటు నకిలీ రేషన్ కార్డులు తగ్గే అవకాశం ఉంటుంది. సమీపంలోని రేషన్ దుకాణం లేదా కామన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి ఆధార్ - రేషన్ కార్డు లింక్ చేసుకోవచ్చు. ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు అవసరమైన పత్రాలను అందించి బయోమెట్రిక్ వెరిఫికేషన్‌తో అనుసంధానం పూర్తి చేసుకోవచ్చు. ఆన్ లైన్ పోర్టల్ ద్వారా కూడా అనుసంధానం చేయవచ్చు.

## ఒడిశా సీఎంగా మోహన్ మాఝీ ప్రమాణం...

### హాజరైన మోదీ, నవీన్ పట్నాయక్

జూన్ 12 ప్రజావినికిడి

బుధవారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ రఘుబర్ దాస్ ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, పలువురు ఎన్డీయే కూటమి నేతలు హాజరయ్యారు. ఉపముఖ్యమంత్రులుగా కేవీ సింగ్ డియో, ప్రవతి పరిడాలు ప్రమాణం చేశారు. భువనేశ్వర్‌లోని జనతా మైదానంలో ప్రమాణ స్వీకార వేడుక జరుగుతోంది. ఒడిశాకు మోహన్ మాఝీ 15వ ముఖ్యమంత్రి. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి 30వేల మందికి పైగా హాజరయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. 67 ప్లాటూన్ల పోలీసులు, యాంటీ టెర్రరిజం స్క్వాడ్‌తో భద్రతా ఏర్పాట్లు చేశారు.

# బడి గంట మోగింది



**హైదరాబాద్ : జూన్ 12ప్రజావినికిడి :**

రాష్ట్రవ్యాప్తంగా బుధవారం బడిగంట మోగింది. మంగళవారంతో వేసవి సెలవులు ముగియడంతో 48 రోజుల తరువాత పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయి. సుమారు రెండు నెలల పాటు బోసిపోయిన స్కూల్స్ విద్యార్థుల రాకతో ఒక్కసారిగా కళకళలాడా యి. ఉపాధ్యాయులు, విద్యార్థులు తిరిగి వచ్చినందున పాఠశాల్లో సందడి వాతావరణం నెలకొంది. కొత్త ఆశలతో రానున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ఈ ఏడాది నుంచి కొన్ని నూతన కార్యక్రమాలను అమలు చేస్తోంది. సర్కారు బడుల్లో కొత్త తరగతిని ప్రారంభించేందుకు వస్తున్న విద్యార్థుల కోసం ఈ ఏడాది పలు నూతన కార్యక్రమాలను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధం చేసింది. గతేడాది పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు ఆలస్యం కావడంతో.. ఈ ఏడాది ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించింది. పాఠశాలలు ప్రారంభించిన రోజునే విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలను విద్యాశాఖ పంపిణీ చేసింది. తొలిరోజు పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంత్రులు, ఎంఎల్ఎలు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేశారు. స్కూళ్ళు పునః ప్రారంభమవుతున్న సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్,ఎంఎల్ఎ రాజాసింగ్ బుధవారం అబిడ్స్‌లోని ప్రభుత్వ అలియా స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మంత్రి సన్మానించారు. పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా మంత్రి విద్యార్థులకు పుస్తకాలు,యూనిఫాం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, గన్ ఫౌండ్రి కార్పొరేటర్ సురేఖ ఓం ప్రకాష్,డిఇఓ రోహిణి ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. అలాగే సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో మంత్రి సి.దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలను స్థానిక మంత్రులు, ఎంఎల్ఎలు సందర్శించారు. మారుతున్న పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా సిలబస్ మార్చే విషయమై ప్రభుత్వం విద్యా కమిషన్ నిర్ణయం ఏర్పాటు చేస్తుందని ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.

### పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ఈసారి ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ప్రైవేటు మోజు నుంచి బయటపడేలా పిల్లల తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చేందుకు ప్రయత్నాలు చేసింది. నాణ్యమైన విద్యను అందించే సర్కారు పాఠశాలల్లో విద్యార్థుల ప్రారంభించిన రోజునే విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలను పంపిణీ చేసింది. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న 21,19,439 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఈసారి రెండు జతల దుస్తులకు అవసరమైన క్లాత్‌ను సరఫరా చేయాలని కోరుతూ విద్యాశాఖ టెస్కో ఎండీకి ఇండెంట్ పెట్టింది. ఇప్పటికే ఒక జతకు సరిపడే క్లాత్ టెస్కో సరఫరా చేసింది. అన్ని ప్రభుత్వ, జెడ్‌పి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ, మైనారిటీ సొసైటీ, కెజిబివి, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లు, ట్రైబల్ వ్ఫేర్ స్కూళ్లలో చదివే విద్యార్థులందరికీ ఈ యూనిఫాం అందిస్తుంది. విద్యార్థులకు యూనిపాం కుట్టే బాధ్యతలను ఈసారి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది. దీంతో దాదాపు 30 వేల మహిళా సంఘాలకు ఉపాధి లభించింది.

## అతనికి క్షమాబిక్ష పెట్టే అవకాశమే లేదు..!

### -భారత రాష్ట్రపతి ద్రౌపతి



ప్రజావినికిడి న్యూఢిల్లీ జూన్ 12:

ముర్ము దాదాపు 24 ఏళ్ల నాటి ఎర్రకోటపై దాడి కేసులో దోషిగా తేలిన పాకిస్థాన్ ఉగ్రవాది మహ్మద్ ఆరిఫ్ అలియాస్ అష్ఫాక్ క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించినట్లు అధికారులు తెలిపారు. జూలై 25, 2022న రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించిన రెండవ క్షమాభిక్ష పిటిషన్ ఇది. ఈ కేసులో అతనికి విధించిన మరణశిక్షను ధృవీకరిస్తూ నవంబర్ 3, 2022న ఆరిఫ్ వేసిన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. మే 15న ఆరిఫ్ క్షమాభిక్ష పిటిషన్ రాగా.. మే 27న తిరస్కరించినట్లు రాష్ట్రపతి కార్యాలయం నుండి ఉత్తర్వులు వచ్చాయి. ఉరిశిక్షను సమర్థిస్తూ సుప్రీంకోర్టు, ఆరిఫ్‌కు అనుకూలంగా ఎటువంటి ఉపశమన పరిస్థితులు లేవని తెలిపింది. డిసెంబరు 22, 2000న జరిగిన ఈ దాడిలో ఎర్రకోట ప్రాంగణంలో ఉన్న 7 రాజ్‌పుతానా రైఫిల్స్ యూనిట్‌పై చొరబాటుదారులు కాల్పులు జరిపారు. ఫలితంగా ముగ్గురు ఆర్మీ సిబ్బంది మరణించారు. పాకిస్తాన్ జాతీయుడు, నిషేధిత లష్కరే తోయిబా (ఎల్ఇటి) సభ్యుడు ఆరిఫ్‌ను దాడి జరిగిన నాలుగు రోజుల తర్వాత ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
గురువారం13 జూన్ 2024

## ఆర్ కృష్ణయ్యని మర్యాద పూర్వకంగా కలిసిన జాతీయ బాలల హక్కుల కార్యకర్త డాక్టర్ ఇమ్రాన్



ప్రజావినికిడి,(శంషాబాద్):జూన్ 11, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నివాసంలో జాతీయ బాలల హక్కుల కార్యకర్త డాక్టర్ ఇమ్రాన్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. పిల్లల హక్కుల రక్షణ గురించి మరియు పిల్లల పార్లమెంట్ స్థాపన గురించి రాజ్యసభలో మాట్లాడాలని కోరడం జరిగింది. రాకెళ్ళ కృష్ణయ్య డా ఇమ్రాన్ చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమాలకు తమ మద్దతు తెలియజేశారు. రాజ్యసభలో ఈ సమస్యలను చర్చించి,మరింత కృషి చేస్తానని తెలిపారు. ఇన్ని సంవత్సరాలు బాలల హక్కుల కోసం చేసిన కృషి అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమాలకు నా సంపూర్ణ మద్దతు ఉంటుందని బాలల స్వరాలు జాతీయస్థాయిలో వినిపించాలని కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో షోఎబ్, శైబజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఎంఈఓ కు వినతి పత్రం అందజేసిన సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్



ప్రజావినికిడి,(శంషాబాద్):జూన్ 11, మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల ఐదు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఎం ఈ ఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు నీరటిమల్లేష్ మాట్లాడుతూ, మధ్యాహ్న భోజనం కార్మికులకు ఐదు నెలలుగా పెండింగ్ బిల్లులు రావడం లేదు మధ్యాహ్నం భోజనం కార్మికులు అప్పులు చేసి మధ్యాహ్నం భోజనాన్ని పెట్టారు కానీ ఇప్పుడు స్కూలు తెరవబడ్డాయి ఉన్న అప్పులు అట్లనే ఉండి కొత్త అప్పుల కోసం పోతే సామాను ఇవ్వరని ఆందోళన చెందుతున్నారని ఏది ఏమైనా కార్మికులకు ఐదు నెలల పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు గణేష్,కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ కొనుగోళ్లపై ఆడియో వైరల్



ప్రజావినికిడి, (చెన్నూర్):జూన్12: రేషన్ బియ్యం వ్యాపారి కాంగ్రెస్ నాయకుడితో మాట్లాడిన ఆడియో బుధవారం వైరల్ గా మారింది. డీలర్ల వద్ద రేషన్ బియ్యం కొంటున్నావా.. నాయకులు ఎవరైనా వెనకాల ఉన్నారా. అంటూ ఓ కాంగ్రెస్ నాయకుడు ప్రశ్నించగా సదరు బియ్యం వ్యాపారి స్పందిస్తూ జలు తినడం లేదు వారి వద్దనే కొంటున్న వచ్చిన ఇబ్బంది ఏంటి? అని ఎదురు ప్రశ్నించాడు. ఎమ్మెల్యే కు చెడ్డ పేరు వస్తుంది. అని కాంగ్రెస్ నాయకుడు అనగా.. నా తండ్రి గతంలో ఓ కాంగ్రెస్ నాయకుడితో తిరిగాడని అందరికీ తెలుసు. రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు ఉన్నారు. వాళ్ళు చూసుకుంటారు. మీ పని మీరు చేసుకోండి. నా పని నేను చేసుకుంటా. ఎవరిని మోసం చేస్తాలేను అంటూ మాటలతో ఎదురుదాడి చేశాడు. ఈ ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.

## నాగోల్ డివిజన్ లో పలు కాలనీలను సందర్శించిన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):నిన్న కురిసిన వర్షానికి పలు కాలనీలో జలమయం అవడంతో బుధవారంరోజు ఉదయం పలు కాలనీలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పర్యటించి కాలనీ లో సమస్యల గురించి తెలుసుకొని వెంటనే అధికారులతో మాట్లాడి కాలనీ లో ఉన్న సమస్యలు పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు.



## స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 3 సేవా కార్యక్రమాలు!





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):

స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, బుధవారం, హైదరాబాద్,చీరాల ప్రాంతాల నందు, ఏకకాలంలో,మూడు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ,తమ ట్రస్ట్ 2022 జూన్ 12న, హైదరాబాద్ నందు ఆవిష్కృతమైనదని, గత రెండు సంవత్సరాలలో తెలుగు రాష్ట్రాలందు వివిధ ప్రాంతాలలో పలు సేవా కార్యక్రమాల్ని నిర్వహించి,అందరి ఆదరాభిమానాలను పొందటమే కాకుండా, పలు అవార్డులను రివార్డులను కూడా పొందామన్నారు. ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా, హైదరాబాద్ ఎల్బీనగర్ లోని,మానసిక వికలాంగుల హోం నందు, 50 మంది విద్యార్థులకు,ఉచిత భోజనాలను ఏర్పాటు చేశామని,అలాగే చీరాలలోని ఓ వృద్ధాశ్రమం నడాలి 30 మంది వృద్ధులకు,నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకుల్ని పంపిణీ చేశామని, చీరాలలోనే,లయన్స్ క్లబ్ వారి సహకారంతో, మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాలలో హైదరాబాద్ ట్రస్ట్ ప్రతినిధులు బి సి హెచ్ నరసింహుడు, చెన్నకేశవుల ప్రసాద్, లయన్స్ క్లబ్ ఎలక్టెడ్ గవర్నర్,పి.గోపీచంద్, పిడిజి ఎం శ్రీనివాసరావు, విడిజి వన్,చందోలు హరిప్రసాద్,క్యాబినెట్ సెక్రటరీ సుబ్బయ్య, లయన్స్ క్లబ్ జెడ్సిలు,ఆర్సిలు, తదితరులు పాల్గొన్నారు.

## మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే..

**ఉప్పల ఫౌండేషన్ సేవలను అభినందించిన త్రిపుర గవర్నర్..**

**సెలబ్రిటీ అవార్డ్స్ ను అందజేసిన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో - కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త..**







ప్రజావినికిడి,(ఎల్బీనగర్): హైదరాబాదులోని బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్ లో జరిగిన ప్రజా డైరీ మ్యాగజైన్ ఎడిటర్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా సెలబ్రెటీ అవార్డ్స్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ఆత్మీయ అతిథి టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, సామాజిక సేవతోనే మానవ జీవితానికి సార్ధకత చేకూరుతుందని ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం 8,000 మందికి పుస్తె మట్టెలను అందజేసి ఆదర్శంగా నిలిచిన ఉప్పల ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఉప్పల స్వప్న శ్రీనివాస్ గుప్తా కు ప్రత్యేక అభినందనలు తెలియజేసి సెలబ్రిటీ అవార్డును ఇవ్వడం జరిగింది. ఐవిఎఫ్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలోనే 2306 యూనిట్ల రక్తాన్ని అందజేసిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కు సెలబ్రిటీ అవార్డును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ,కులం మతం జాతి ప్రాంతం అనే తేడాలు లేకుండా పేద ఆడపిల్లల పెళ్ళికి, పేద విద్యార్థుల విద్య అభివృద్ధి కోసం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి ఈ అవార్డులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సిటీ నటుడు ప్రొడ్యూసర్ మురళీమోహన్, సుమన్,దర్శక నిర్మాతలు ఎస్వీ కృష్ణారెడ్డి అచ్చిరెడ్డి డాక్టర్ విజయభాస్కర్ రామ్ సత్యనారాయణ లు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి ప్రియ ను అభినందించిన బిజెపి నాయకులు..



ప్రజావినికిడి,(షాద్ నగర్): బుధవారం రోజు షాద్ నగర్ మున్సిపాలిటీలో బిజెపి సీనియర్ నాయకులు మల్చలం మురళి కుమార్తె అయిన (లక్ష్మి ప్రియ) ఆల్ ఇండియా నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో ఆల్ ఇండియా ర్యాంక్ (6666) సాధించిన సందర్భంగా బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు కొరమోని హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో వారి గృహానికి వెళ్లి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ,నేటి విద్యార్థులు మనోధైర్యంతో ముందుకు సాగుతూ విద్యార్థులందరూ లక్ష్మి ప్రియను స్ఫూర్తిదాయకంగా తీసుకుని మంచి ర్యాంకులు సాధించాలని షాద్ నగర్ పేరును గౌరవ ప్రతిష్టను పెంచాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపాలిటీ మహిళా మోర్చా అధ్యక్షురాలు గుంటి అనిత ఉపాధ్యక్షురాలు కొరమోని భాగ్యలక్ష్మి పట్టణ ఉపాధ్యక్షులు మల్చలం రాము,రంగన్న గౌడ్



,మంగవిజయ్,శ్రీహరి గౌడ్, అడ్వకేట్ శ్యాంసుందర్ ,కాసోజు శివ,కుడుముల బాలరాజ్ , ప్రభాకర్,రవికుమార్ గౌడ్,మల్లేష్ కావలి ప్రశాంత్,రాజు భూత్ అధ్యక్షులు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం “విద్యా విధ్వంసం” చేసింది

## షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”

**ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంతో విద్యకు ప్రాముఖ్యత ఇవ్వలేదని విమర్శలు**

**చారిత్రాత్మక మొగిలిగిద్ద పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం**

**హాజరైన జిల్లా కలెక్టర్ శశాంక,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి తదితరులు**

**బడిబాట కార్యక్రమంలో ఏకరూప దుస్తులు పుస్తకాలు పంపిణీ**

**ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నామంటూ**

**ఎమ్మెల్యే శంకర్, జిల్లా కలెక్టర్ శశాంకల స్పష్టికరణ..**




ప్రజావినికిడి,(షాద్ నగర్):
గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక చిన్నాభిన్నంతో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, విద్యాభివృద్ధిని విధ్వంసం చేసిందంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్” విమర్శించారు. నియోజక వర్గంలోని ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలోని 150 ఏళ్ల చారిత్రాత్మక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన బడిబాట కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా పరిషత్ చైర్పర్సన్ తీగల అనితా రెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలత, డిఈవో సుశేందర్ రావు,స్థానిక జడ్పిటిసి పి. వెంకట్రాంరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేయడంతో విద్యకు ప్రాముఖ్యత ఇవ్వలేదని దీంతో విద్యాపరంగా మౌలిక సదుపాయాలు సన్నగిల్లడం ఆర్థిక అంశాల విషయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యకు ప్రాముఖ్యత ఇవ్వాలని మొదటి క్యాబినెట్ సమావేశంలోనే తీర్మానం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ పాఠశాలలో ప్రొఫెసర్ హరగోపాల్, గవర్నర్ సత్యనారాయణ లాంటి వారు ఇక్కడ చదువుకున్నారని గుర్తు చేసుకున్నారు. గతంలో గ్రామాల నుండి విద్యార్థులు ఐదారు కిలోమీటర్లు నడుచుకుంటూ పాఠశాలలకు వచ్చి చదువుకునేవారని ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందిందని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఇంతటి వాడినయ్యానని ఎమ్మెల్యే శంకర్ గర్వంగా చెప్పారు.పాఠశాల అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. ఈ గ్రామం ఎంతో చరిత్ర ఉన్న నేపథ్యం ఉండడంతో ఇక్కడ ప్రభుత్వ కళాశాలకు కూడా తనవంతు సాయం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అదేవిధంగా బడి మానేసిన విద్యార్థులు మళ్లీ చదవడానికి వచ్చినందుకు వారిని కూడా అభినందించారు. పాఠశాల ప్రారంభోత్సవం రోజునే ప్రభుత్వం ఒక జత దుస్తులు, పాఠ్య పుస్తకాలు ఇవ్వడం గొప్ప విషయం అని గ్రామస్తులు ప్రభుత్వాన్ని అభినందించారు. గ్రామానికి చెందిన సమాజ సేవకుడు ప్రొఫెసర్ హరగోపాల్ సోదరుడు శ్యాంసుందర్ పాఠశాలలో స్వీపర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను సభ ద్వారా వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్త గౌరీ శంకర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీలత, ఐసిడిఎస్ అధికారిని నాగలక్ష్మి, సూపర్వైజర్ విజయలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రతి బాలరాజ్ గౌడ్, చెంది తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గ్రామ నాయకుడు శ్యాంసుందర్, మహ్మద్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యా ప్రమాణాలతోనే బంగారు భవిష్యత్తు - జిల్లా కలెక్టర్ శశాంక

విద్య ప్రమాణాలతోనే బంగారు భవిష్యత్తు పిల్లలకు లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక బడిబాట కార్యక్రమంలో వివరించారు. మొగిలిగిద్ద పాఠశాలలో బడిబాట కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. తాను కూడా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలోని చదువుకున్నానని పాత రోజులు గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్య ప్రమాణాలు ప్రైవేటులో కూడా ఉండవని పేర్కొన్నారు. మంచి అధ్యాపకులు, ఉత్తమ బోధన రెండు లభిస్తాయని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో 50 మంది పదికి పది శాతం మార్కులు సంపాదించారంటే ఎంతో గొప్పగా ప్రభుత్వ విద్య ప్రమాణాలు ఉన్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా 25 పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత రావడం కూడా గొప్ప విషయం అని కలెక్టర్ చెప్పారు. విద్య కోసం తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఒక ఉపాధ్యాయుల పైన భారం పెడితే సరిపోదని తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రొఫెసర్ హరగోపాల్ లాంటి వారు ఇక్కడ చదివారంటే ఈ పాఠశాలకు ఎంతో గొప్ప గుర్తింపు ఉందని ఈ గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని కలెక్టర్ అభినందించారు. గ్రామ పెద్దలు యువకులు అన్ని వర్గాల వారు విద్యాభివృద్ధికి గ్రామాల్లో సహకరించాలని కలెక్టర్ సూచించారు.

### ఆడపిల్లలకు చదువును ఆపొద్దు - జెడ్పి చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి

పదవ తరగతి చదివాక ఆడపిల్లలకు చదువులు ఎందుకని వివాహానికి తొందర పెడుతుంటారని దయచేసి తల్లిదండ్రులు అలాంటి నిర్ణయాలు వెంటనే మార్చుకోవాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ తీగల అనిత రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులకు హితవు పలికారు. పదవ తరగతి అయిపోగానే, పై చదువులు ఎందుకని? చాలామంది తల్లిదండ్రులు ఆడపిల్లలకు విద్యను దూరం చేస్తున్నారని వివాహాల పేరిట వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారంటూ తీగల అనిత రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి ఇకపై అలాంటి తల్లిదండ్రులు వారి నిర్ణయాలు మార్చుకుని పిల్లలకు మంచి చదువులు చెప్పించాలని సూచించారు. సమాజంలో ఆడపిల్ల చదువుకున్నప్పుడే ఒక కుటుంబాన్ని ఆ తర్వాత గ్రామాన్ని ఆ తర్వాత ప్రాంతాన్ని శ్రద్ధగా అభివృద్ధి చేస్తుందని మహిళల వల్లే ఆర్థిక స్వావలంబన, సమాజ శ్రేయస్సు ఉంటుందని అనితారెడ్డి చెప్పారు. ఈ పాఠశాలకు తన వంతు సహకారం అందిస్తానని ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సభలో హామీ ఇచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై పూర్తిస్థాయిలో శ్రద్ధ వహించాలని కోరారు. బడికి పంపించగానే వారి బాధ్యత అయిపోదని పిల్లల మంచి చెడులు చూసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని అప్పుడే విద్యలో సత్ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు.

# రుణమాఫీపై దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం, కమీషన్ల అంశం: జగదీశ్ రెడ్డి



హైదరాబాద్ జూన్ 12ప్రజావినికిడి : విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టుల విచారణపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి బుధవారం స్పందించారు. రుణమాఫీపై దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల అంశంపై మాట్లాడుతోందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెలలైనప్పటికీ హామీల అమలు మరచి గత ప్రభుత్వాలపై నిందలు వేస్తూ కాంగ్రెస్ పబ్బం గడుపుతోందని మండిపడ్డారు.ప్రభుత్వం చేతగానితనాన్ని కప్పిపుచ్చుకుంటూ కమీషన్ల ఏర్పాటు పేరుతో డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు. విచారణ కమీషన్లు వాటి పని అవి చేసుకుంటాయని... ప్రభుత్వం లీకులు ఎందుకు ఇస్తోందని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ముగిశాక హామీల అమలుపై ప్రజలు నిలదీస్తారని కమీషన్ల విచారణ పేరుతో మీడియాకు లీకుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పసలేని ఆరోపణలన్నీ వరుసగా తేలిపోతున్నాయన్నారు. కాళేశ్వరం ద్వారా నీళ్లు అందించకుండా తప్పు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కోడ్ పేరుతో నాలుగు నెలలుగా సమయం వృథా చేసి ఇప్పుడు హడావుడి చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వంలో లోపాలు అంటూ... ఏమీ లేకుండానే ఆరోపణలు చేస్తున్నారని... దీనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. నీళ్లు, విద్యుత్ విషయంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలు ఇప్పుడు మంచినీళ్ళ కోసం కూడా రోడ్డెక్కే పరిస్థితి నెలకొందన్నారు. పదేళ్ల క్రితం ఉన్న దారుణ పరిస్థితులు మళ్లీ వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని అంశాల్లో ప్రభుత్వం చేతగానితనాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు.


ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. మీడియాకు లీకులు ఇచ్చి చెత్త, రోత రాతలు రాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనపై ఎన్ని కమిషన్లు వేసినా తమకు అభ్యంతరం లేదన్నారు. కానీ కమిషన్ల విచారణ కంటే మీడియా లీకులు ఎక్కువయ్యాయని విమర్శించారు. విచారణ పేరుతో రుణమాఫీ నుంచి దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

## విద్యార్థిని,విద్యార్థులకు పుస్తకాలు,స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ంప్రభుత్వ పాఠశాలలోనే అత్యధిక సంఖ్యలో విద్యార్థులు చదువుకుంటూ ప్రయోజకులు అవ్వాలనే మంచి ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల ప్రతిష్టను పెంచే విధంగా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది.దానిలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని వనస్థలిపురం డివిజన్ నందు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని,విద్యార్థులకు పుస్తకాలు,స్కూల్ యూనిఫామ్ అందజేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మంచి అధ్యాపకులు ఉత్తమ బోధన అందిస్తున్నారు అని తెలిపారు.చదువుల విషయంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు గట్టి పోటీ ఇస్తున్నాయి అని తెలిపారు.రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏం.ఈ.ఓ.హీర్యా నాయక్,వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి,మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్ మరియు పాఠశాల హెడ్ మాస్టర్ దుర్గలత మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613



# రాఘవేంద్ర హెర్బల్ ఆయుర్వేద ఔషధాల షాప్
## ఘనంగా ప్రారంభోత్సవం..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
బుధవారం రోజు వనస్థలిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాఘవేంద్ర హెర్బల్స్ స్టోర్ ను తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సంధర్భంగా హెర్బల్ ఔట్ లేట్ లో ఉన్నా ఆర్గానిక్ ఉత్పత్తులను పరిశీలించారు. ఆరోగ్యానికి మేలు చేసే మెరుగైన ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రజలకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్,వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, నిర్వాహకులు అయ్యప్ప,కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరెళ్ల వేములయ్య గౌడ్, ఖాజా శ్రీనివాస్,డా. బొగ్గు సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చైతన్య ఉమెన్ క్లౌడ్ చికెన్ రెస్టారెంట్
## ఘనంగా ప్రారంభోత్సవం..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
బుధవారం రోజు ఎల్బీనగర్ వెళ్లే దారిలో రాక్ టౌన్ ఎదురుగా రాజీవ్ గాంధీ నగర్ మెయిన్ రోడ్డులో ప్రాజెక్ట్ కన్సెన్ ఇంటర్నేషన్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాది కల్పించాలని ఉద్దేశంతో దిదిస్ మీల్ బాక్స్ చైతన్య ఉమెన్ క్లౌడ్ చికెన్ రెస్టారెంట్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అనంతరం నిర్వాహకులు బి. అంజమ్మ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కార్పొరేటర్ కు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఈ ప్రాంత ప్రజలకు మంచి ఆహారాన్ని అందించాలని అలాగే చూచి శుభ్రతతో




హోటల్ ని ఉంచుతూ, ఉండాలని హోటల్ దినదిన అభివృద్ధి చెంది మహిళలు వారి సొంత ఉపాధి కొరకు పెట్టుకున్న ఈ హోటల్ ను ప్రజలు ఆదరించి వీరికి సహకరించగలరని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.ఈ



ప్రారంభోత్సవంలో సంస్థ సెక్రెటరీ శ్రీనివాసులు,స్థానికులు రాములు,యాదగిరి, కిషన్,స్వామి,భిక్షపతి, సైదులు,నాయకులు మంచి రాజేష్,కొత్త తిరుమల,వెంకట్ రెడ్డి, తోట మహేందర్ యాదవ్, హోటల్ నిర్వాహకురాలు బి.అంజమ్మ నర్సింహులు. లక్ష్మి,కిషన్, వి.సుగుణమ్మ, పి.పోచమ్మ, బి.రమేశ్వరి.పి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు ప్రచారాన్ని ఖండించిన టీజీఎస్ఆర్టీసీ

హైదరాబాద్ జూన్ 12ప్రజావినికిడి :
సంస్థ ప్రతిష్టకు భంగం కలిగేలా తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరిక ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెరుగుతాయని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని టీజీఎస్ఆర్టీసీ బుధవారం స్పష్టం చేసింది. హైవేలపై టోల్ ఛార్జీలను ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ పెంచిన టోల్ ఛార్జీల మేరకు టిక్కెట్‌లోని టోల్ సెస్‌ను సవరించామని పేర్కొంది. దీంతో సాధారణ ఛార్జీలు యథాతథంగా ఉన్నట్లు పేర్కొంది. సవరించిన టోల్ సెస్ ఈ నెల 3వ తేదీ నుంచి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. సాధారణ రూట్లలో టిక్కెట్ ఛార్జీల్లో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేసింది. కానీ వాస్తవాలు తెలుసుకోకుండా టీజీఎస్ఆర్టీసీ సాధారణ బస్సు ఛార్జీలను పెంచిందంటూ సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేయడం సరికాదని పేర్కొంది. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగేలా తప్పుడు ప్రచారం చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# చంద్రబాబు, రేవంత్ రెడ్డిలపై బాల్క సుమన్ తీవ్ర వ్యాఖ్యలు
### విభజన జరిగిన పదేళ్ల తర్వాత ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కుట్రలు మొదలు పెట్టారని ఆరోపణ



హైదరాబాద్ జూన్ 12ప్రజావినికిడి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర విభజన జరిగిన పదేళ్ల తర్వాత తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కుట్రలు మొదలు పెట్టారని ఆరోపించారు.రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ నీటిపారుదల, జల వనరుల శాఖ సలహాదారుగా నియమించడంపై బాల్క సుమన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదిత్యనాథ్ నియామకం వెనుక దాగి ఉన్న రహస్యమేంటో చెప్పాలన్నారు. ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# భావోద్వేగం.. ఆనందభాష్పాలతో చెమ్మగిల్లిన ఉద్విగ్నక్షణం.!




ప్రజావినికిడి గన్నవరం జూన్ 12:
కార్యకర్తల కేరింతలు, హోరెత్తిన చప్పట్ల మధ్య.. 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు నారా చంద్రబాబు నాయుడు.. "నారా చంద్రబాబు నాయుడు అనే నేను.." అంటూ ఆయన ప్రమాణం మొదలెట్టగానే సభా ప్రాంగణమంతా జయజయధ్వానాలతో హోరెత్తిపోయింది.కేసరపల్లి ఐటి పార్క్‌లో ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు ఎన్డీయే నేతలు, సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత చంద్రబాబు నాయుడుకి ప్రధాని మోదీ పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పారు. ఈ సమయంలో చంద్రబాబులో ఉద్వేగం చాలా చాలా స్పష్టంగా కనిపించింది. బాబు వెన్నుతడుతూ మోదీ ప్రశంసాపూర్వకంగా చెప్పిన మాటలకు.. ఆయన కళ్లు చెమర్చాయి. ఆనందాన్ని ఆపుకోలేకపోయారు. మోదీకి ధన్యవాదాలు చెప్పి చంద్రబాబు తిరిగి తన స్థానానాకి వెళ్లే వరకూ వేదికపై ఓ అపూర్వ సన్నివేశం కనిపించింది.మళ్లీ ముఖ్యమంత్రిగానే గౌరవ సభలో అడుగుపెడతానని చేసిన ప్రమాణం నిజమైన వేళ.. కుటుంబ సభ్యులు, వేలాది మంది అభిమానుల సమక్షంలో ప్రమాణం చేస్తున్న వేళ.. ఈ భావోద్వేగ సన్నివేశం చాలా స్పెషల్ అనే చెప్పాలి. చావోరేవో అన్నట్టుగా జరిగిన ఎన్నికల రణక్షేత్రంలో అత్యంత భారీ మెజార్టీతో కూటమి విజయం సాధించడం.. ఇప్పుడు అతిరథ మహారథుల సమక్షంలో ప్రమాణస్వీకార ఘట్టం జరగడంతో.. 3 పార్టీల నేతలు, అభిమానుల్లో సంబరాలు మిన్నంటాయి.

# గుండెల నిండా సంతోషం



**పవన్ ప్రమాణ స్వీకారంపై చిరంజీవి స్పందన**
**ఏపీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్ కల్యాణ్**
**హాజరైన చిరంజీవి, రామ్ చరణ్, ఇతర కుటుంబ సభ్యులు**
**పవన్ ఏపీ మంత్రి కావడం పట్ల గర్వంగా ఉందన్న చిరంజీవి**
**పవన్ విజయం 100 శాతం చారిత్రాత్మక విజయమన్న రామ్ చరణ్**

**ప్రజావినికిడి గన్నవరం జూన్ 12:** తన తమ్ముడు పవన్ కల్యాణ్ ఏపీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. గుండెల నిండా సంతోషంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉందన్న భరోసా కలుగుతోందని తెలిపారు. రాష్ట్రంలో సమర్థులు, సుదీర్ఘ పాలనా అనుభవం, శక్తిసామర్థ్యాలు ఉన్న నాయకులు వచ్చారని కొనియాడారు. పాత-కొత్త కలయికలో ఈ మంత్రివర్గం చాలా చాలా బాగుందని కితాబునిచ్చారు. గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధిని ఇప్పుడు చూస్తారని చిరంజీవి ధీమా వెలిబుచ్చారు. తన తమ్ముడు ఏపీ మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం పట్ల గర్వంగా అనిపిస్తోందని అన్నారు. ఎంతో కష్టపడిన తర్వాత వచ్చిన విజయం కావడంతో దీనికి ఎంతో ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వంలో తన పాత్రను సమర్థంగా నిర్వర్తించగలడని, రాష్ట్ర భవిష్యత్తు కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తాడని తమ్ముడిపై నమ్మకం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా మీడియాతో మాట్లాడతారు. ఎంతో ఆనందంగా ఉందని




అన్నారు. తమకు ఇది మహోజ్వలమైన రోజు అని అభివర్ణించారు. పిఠాపురంలో తన బాబాయ్ పవన్ కల్యాణ్ సాధించింది 100 శాతం చారిత్రక విజయం అని రామ్ చరణ్ అభిప్రాయపడ్డారు. ఏపీలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వానికి అంతా మంచే జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# రాజ్ తరుణ్‌తో అందుకే సినిమాలు చేయలేదు



షార్ట్ ఫిలిమ్స్ నుంచి ల్లోకి వచ్చిన వారు చాలా మంది ఉన్నారు. అలాంటి వారిలో చాందిని చౌదరి ఒకరు. హీరోయిన్ గా మంచి అవకాశాలు అందుకుంటూ లు చేస్తూ రాణిస్తుంది ఈ చిన్నది.ల్లోకి రాక ముందు చాలా షార్ట్ ఫిలిమ్స్ లో నటించింది చాందిని. కేటుగాడు తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది ఈ చిన్నది. అంతకు ముందు కొన్ని ల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించి మెప్పించిది ఈ బ్యూటీ. లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ ల్లో కనిపించింది ఈ బ్యూటీ ఆతర్వాత హీరోయిన్ గా బ్యాక్ టు బ్యాక్ లు చేస్తుంది. కాగా సుహాస్ తో కలిసి కలర్ ఫోటో అనే చేసింది. ఈ మంచి విజయాన్ని అందుకుంది. ఏకంగా ఈ కు జాతీయ అవార్డు కూడా వచ్చింది. ఈ లో తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది.ఆ తర్వాత చాలా లు చేసింది. రీసెంట్ గా గామి అనే తో హిట్ అందుకుంది ఈ బ్యూటీ. అయితే చాందిని తోపాటు షార్ట్ ఫిలిమ్స్ నుంచి ల్లోకి వచ్చిన వారిలో రాజ్ తరుణ్ కూడా ఒకరు. చాందిని, రాజ్ తరుణ్ ఇద్దరూ కలిసి చాలా షార్ట్ ఫిలిమ్స్‌లో నటించారు. అయితే ల్లో మాత్రం ఈ ఇద్దరూ కలిసి కనిపించలేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో చాందిని చౌదరికి ఇదే ప్రశ్న ఎదురైంది. ఎందుకు రాజ్ తరుణ్ తో కలిసి నటించలేదు అన్న ప్రశ్నకు చాందిని ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేసింది. రాజ్ తరుణ్ తో కలిసి నటించకపోవడానికే ప్రత్యేక కారణం అంటూ ఏది లేదు. రాజ్ తరుణ్ తో కలిసి నటించడానికి ఆఫర్స్ రాలేదు. కొన్ని ల్లో రాజ్ తరుణ్ కు జోడీగా ఛాన్స్‌లు వచ్చాయి.



# ఇది తెలుగు సినిమానేనా?

సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో ఎన్నో సినిమాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి. కానీ కొన్ని సినిమాలు మాత్రం ప్రేక్షకులకు బాగా దగ్గరవుతూ ఉంటాయి అంతేకాదు ఏకంగా చిత్ర పరిశ్రమ ఖ్యాతిని పెంచుతూ ఉంటాయి.అలాంటి సినిమాలకు సంబంధించి ఏదైనా మాట్లాడాలంటే మాటలు కూడా సరిపోవేమో అనే భావన కలుగుతూ ఉంటుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ నటించిన కల్కిమూవీ ట్రైలర్ చూసిన తర్వాత అందరికీ ఇదే భావన కలుగుతుంది నాగ్ అశ్విన్ ఎప్పుడు తన సినిమాలతో మ్యాజిక్ చేస్తాడు అన్న విషయం అందరికీ తెలుసు. అయితే ఇక ఇప్పుడు ఆ మ్యాజిక్ ని రెట్టింపు చేసి చూపించాడు దర్శకుడు నాగ్ అశ్విన్ప్రభాస్ లాంటి బడా హీరోని పెట్టుకొని కల్కి 2898 ఏడి అనే సినిమాను తెరకెక్కించాడు అయితే విడుదల వాయిదా పడుతూ వచ్చిన ఈ సినిమా.. ఈనెల 27వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. అయితే ఇటీవల ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూసిన తర్వాత ప్రేక్షకులకు మాటలు రావట్లేదు. అసలు ఈ ట్రైలర్ గురించి ఏం చెప్పాలి. యాక్షన్ బాగుందని చెప్పాలా.. లేకపోతే పంచ్ డైలాగులు అదిరిపోయాయని చెప్పాలా.. ప్రభాస్ ని ఎలా అయితే చూడాలనుకున్నామో అలాగే చూపించారని చెప్పాలా... ఊహకందని రీతిలోఎలివేషన్స్ ఉన్నాయని చెప్పాలా ఇలా ఏం చెప్పాలో మాటలు కూడా రావట్లేదు ట్రైలర్ చూసిన ప్రేక్షకులకు. ఎందుకంటే సైన్స్ ఫిక్షన్, ఫ్యూచరిస్టిక్ ఫిలిం గా రూపొందిస్తున్న ఏ మూవీలో ప్రభాస్ యాక్షన్ ఆ రేంజ్ లో ఉంది ఇక నాగ్ అశ్విన్ డైరెక్షన్ అయితే ఇంకో రేంజ్ లో ఉంది.

# దుల్కర్ సల్మాన్‌తో భాగ్యశ్రీ బోర్సే రొమాన్స్!

రవితేజ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది భాగ్యశ్రీ బోర్సే హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా ఈ సినిమా సెట్స్‌పై ఉండగానే భాగ్యశ్రీ బోర్సే మరో సినిమాకు సంతకం చేసిందన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. పాపులర్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ డెబ్యూ డైరెక్టర్ రవి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూఎస్ఏ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ప్రేమ కథ నేపథ్యంలో రాబోతుంది. ఇక ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సేను ఫీ మేల్ లీడ్ రోల్‌కోసం ఫైనల్ చేశారన్న వార్త ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. భాగ్యశ్రీ బోర్సే మొదటి సినిమా విడుదల కాకముందే మరో సినిమాను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోందంటున్నారు సినీ జనాలు. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ఏడాది చివరలో తాజా ప్రాజెక్ట్ షూటింగ్ షురూ కానుంది. దుల్కర్ సల్మాన్ సినిమాలంటే దాదాపు పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతాయని తెలిసిందే. ఈ మూవీ కూడా పాన్ ఇండియా ఫీల్ గుడ్ స్టోరీతో సాగుతుందని ఇన్‌సైడ్ టాక్. దుల్కర్ సల్మాన్ మరోవైపు వెంకీ అట్లూరి దర్శకత్వంలో 'లక్కీ భాస్కర్'లో నటిస్తున్నుడు. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 27న థియేటర్లలో సందడి చేయనుంది. ఇటీవలే విడుదల చేసిన లక్కీ భాస్కర్ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.



# కాంచనగా మారబోతున్న మృణాల్!



తెలుగు సీతగా పాపులర్ అయ్యింది మృణాల్ ఠాకూర్. సీతారామం చిత్రంలో ఆమె సీతా మహాలక్ష్మిగా అద్భుతమైన నటనతో మెప్పించింది. టాలీవుడ్‌లో లేటెస్ట్ సీతగా పేరు తెచ్చుకుంది.ఆ తర్వాత హాయ్ నాన్నతో మరోసారి మెప్పించింది.తెలుగు ఆడియెన్స్ కి మరింత దగ్గరయ్యింది. కానీ ఇటీవల ఫ్యామిలీ స్టార్‌తో పరాజయాన్ని చవిచూసింది. భారీ అంచనాలతో వచ్చిన ఈ మూవీ ఆడియెన్స్ ని ఆకట్టుకోవడంలో డిజప్పాయింట్ చేసింది. మృణాల్‌కి తెలుగులో తొలి బ్యాక్ ఫైర్ గా మారింది. అయితే ఈ బ్యూటీకి మాత్రం ఆఫర్లు బాగానే వస్తున్నాయి. తమిళం, హిందీలోనూ అవకాశాలను సొంతం చేసుకుంటూ బిజీ అవుతుంది. అందులో భాగంగా మృణాల్‌కి ఓ క్రేజీ ప్రాజెక్ట్ లో ఆఫర్ వచ్చిందట. తమిళంలో కాంచన%-%లో నటిస్తుందనే ప్రచారం జరుగుతుంది. కాంచన సిరీస్‌లో భాగంగా ఇప్పటికే మూడు సినిమాలు వచ్చి పెద్ద హిట్ అయ్యాయి. హర్రర్ కామెడీగా దర్శకుడు రాఘవ లారెన్స్ తెరకెక్కించి హిట్ కొట్టాడు. ఇప్పుడు నాల్గో సిరీస్‌ను ఆడియెన్స్ ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. అందులో భాగంగా కాంచన 4ని తెరకెక్కిస్తున్నారు. దీనికి సంబంధించిన వార్తలు ఇటీవలే ప్రారంభం అయ్యాయి. అయితే.. ఇందులో కాంచనగా మృణాల్ ఠాకూర్‌ని ఎంపిక చేసినట్టు తెలుస్తుంది. అందంతో, అభినయంతో అలరించిన మృణాల్ దెయ్యంగా మెరవబోతుందంటూ వార్తలు వస్తున్నాయి. దీంతోపా టు ఒకరిద్దరు హీరోయిన్ల పేరు సోషల్ మీడియాలో వైరల్ అవుతు న్నాయి. ఈ క్రమంలో తాజాగా దీనిపై రాఘవ లారెన్స్ స్పందించారు. ఆయన సోషల్ మీడియా ద్వారా ఆయన దీనిపై క్లారిటీ ఇచ్చారు. ఇప్పటి వరకు కాస్టింగ్‌కి సంబంధించి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయాలన్నీ కేవలం రూమర్లు మాత్రమే, త్వరలో ఆ వివరాలను తామే రాఘవేంద్ర ప్రొడక్షన్ నుంచి ప్రకటిస్తామని తెలిపారు. కాంచనగా మృణాల్ కనిపిస్తుందనే వార్తల్లో నిజం లేదని ఆయన చెప్పకనే చెప్పారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613